

వివరాలు మెయిన్‌లో

స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని భిక్షాటన

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి



# షరతుల్లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి

## జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/ రామన్నపేట:** పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అకాల వర్షంతో దెబ్బతిన్న పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి పేదల పక్షాలన నిలబడుతుందని నేటికి దేశంలో చెక్కుచెదరని పార్టీ ఉందంటే అది కేవలం సిపిఐ మాత్రమేనని ఆయన అన్నారు. సిపిఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోసం హైద్రాబాద్ నుంచి బస్సు జాత ప్రారంభమై ఈనె 20, 21న జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజానాట్యమండలి కళాకారులు, స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్ర రమేష్ అధ్యక్షత వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.ఇమ్రాన్, మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఉట్కూరు భగవంతు, గంగాపురం వెంకటయ్య, ఉట్కూరి కృష్ణ, జగన్నాథం, పెండెం రవీందర్, మీసం గాలయ్య, పట్ల నరసింహా, రచ్చ యాదగిరి పాల్గొన్నారు.





## 100 సంవత్సరాలు సిపిఐ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్నది. డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే లక్షలాదిమంది బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు ఈ బహిరంగ సభను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపలుకుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, కోయిగూర రాములు, అంబటి అంజయ్య, పోషణ బోయిన బొందయ్య పాల్గొన్నారు.

# మత్తు ట్యాబ్లెట్లు విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

## 288 మత్తు ట్యాబ్లెట్లు స్వాధీనం

### డిఎస్‌పి కె.రాజశేఖర్ వెల్లడి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈజీ మనికీ అలవాటుపడిన యువకులు మత్తు ట్యాబ్లెట్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. మిర్యాలగూడ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు నిందితుల వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకు చెందిన మచ్చ నవీన్, నక్క మహేష్‌లు ఇద్దరు స్నేహితులు వీరు గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కారంపూడి గ్రామంలోని వీరభద్ర మెడికల్ ఫ్యాన్సీ షాపులో స్పాస్మో ప్రోగ్జావిన్ అనే మత్తు మాత్రలను తక్కువ ధరకు ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తీసుకొచ్చి మిర్యాలగూడ పట్టణంలో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందడంతో గత కొద్ది రోజులుగా నిఘా పెట్టిన పోలీసులు శనివారం పట్టణంలోని ఈదులగూడ వద్ద తనిఖీలు చేస్తుండగా నిందితులిద్దరు ఒక కవర్‌లో మత్తు ట్యాబ్లెట్లను తీసుకోని వస్తున్నారు. వీరిని గుర్తించి పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా ట్యాబ్లెట్ల వ్యవహారం తెలిసింది. దీంతో ఇద్దరు నిందితులతోపాటు కారంపూడిలోని మెడికల్ షాపు నిర్వాహకులు శెట్టి హనుమంతరావు, శెట్టి జయ రామచంద్రప్రసాద్‌లపై కేసు నమోదు చేశారు. మచ్చ నవీన్, నక్క మహేష్‌లతోపాటు శెట్టి హనుమంతరావులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా మరో నిందితుడు శెట్టి జయ రామచంద్రప్రసాద్‌లపై కేసు నమోదు చేశారు. మచ్చ నవీన్, నక్క మహేష్‌లతోపాటు శెట్టి హనుమంతరావులను అరెస్ట్ రిమాండ్‌కు తరలించారు. కాగా మరో నిందితుడు శెట్టి జయ రామచంద్రప్రసాద్ పరారీలో ఉన్నాడని త్వరలోనే అతడిని కూడా పట్టుకుంటామని తెలిపారు. మత్తును కలిగించే మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మత్తు కలిగించే గంజాయి, డ్రగ్స, మత్తు ట్యాబ్లెట్లు విక్రయించినా, సేవించినా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ నాగభూషణ్‌రావు, ఎస్‌ఐ సైదిరెడ్డి, కానిస్టేబుళ్లు రాజామ, వీరబాబు, నరసింహా, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మహిళా వేధింపులపై మౌనం తగదు

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట :** మహిళా వేధింపులపై మౌనంగా ఉండొద్దని సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె నరసింహ కోరారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. వేధింపులు ఉపేక్షించకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఫిర్యాదులు చేసినప్పుడే పటిష్టంగా వాటిని నిర్మూలించగలమన్నారు. మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ కృషి చేస్తున్నాయన్నారు. జిల్లాలో సూర్యాపేట, కోదాడ డివిజన్ పరిధిలో షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజీలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్యవివాహాలు, వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయల్ 100, టిసేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్‌లైన్, క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తాని స్పష్టం చేశారు. మహిళలు, బాలికలపై ఆన్‌లైన్‌లో అసభ్యకర పోస్టులు పెట్టేవారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మహిళలు, బాలికలు, విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్ళేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా, మాట్లాడిన విద్యార్థినీలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో జిల్లా పోలీస్ షీ టీం నంబర్ 8712686056 కి కాల్ చేసి, వాట్సప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని కోరారు. అక్టోబర్ నెలలో షీ టీమ్‌కు అందిన మొత్తం 21 ఫిర్యాదులు వచ్చాయన్నారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన కేసులు 31, ఎఫ్ఐఆర్ నమోదు చేసినవి 2, పెట్టి కేసులు 5, కౌన్సిలింగ్ ఇచ్చినవి 44, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి పంపినవి 6 ఉన్నాయని వివరించారు. అక్టోబర్ నెలలో అవగాహన కార్యక్రమాలు కోదాడ డివిజన్‌లో 21, సూర్యాపేట డివిజన్‌లో 25 నిర్వహించామని తెలిపారు.

# నేడు సూర్యాపేటకు కోదండరాం రాక

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సామాజిక తెలంగాణ బిసి రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అనే అంశంపై తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రానున్నట్లు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ తదితరులు ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగు సదస్సుకు ప్రజాస్వామ్యవాదుల హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# 13న అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశం



**ప్రజాపక్షం/మునగాల:** ఈనెల 13న మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశం జరగనున్నట్లు అన్నం శ్రీను గురుస్వామి, కుందురు పుల్లారెడ్డి గురుస్వాములు తెలిపారు. శనివారం మహాపడి పూజ కరపత్రంను అయ్యప్ప స్వామి మాలదారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, 13న ఉదయం పీఠం వద్ద స్వామి అష్టోత్తర సహస్ర నామార్చన, మద్యాహ్నం అగ్నిగుండ భూమిపూజ, అగ్నిగుండ అంకురార్పన, రాత్రి 9 గంటలకు దీక్ష తీసుకున్న స్వాములతో అయ్యప్పస్వామి అగ్నిగుండ ప్రవేశం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలను మడత రవి గురుస్వామి, పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, రామలయ దేవాలయ అర్చకులు రెంటాల వెంకటేశ్వరస్వామి, గాయకుడు చేవుల భరత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాలలు ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, చేవుల భరత్, అన్నం వీరయ్య, బాణోతు సురేష్‌నాయక్, బోనాల శ్రీధర్, మధు, బాలాజీ, అక్కినపల్లి సత్యం, గజని, దోమల నరేష్, మండవ ఉపేందర్ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగొద్దు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతు వేదికలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు రాపోలు నరసింహా అన్నారు. శనివారం వెల్లంకి గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఐకేపీ సెంటర్‌లో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడతున్నారని, రైతు వేదికలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దానికి తోడు ధాన్యానికి కాంటాలు వేయకపోడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. వెంటనే అధికారుల స్పందించి రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి వెంటనే కాంటాలు వేసి కొనగోలు చేయాలని, రైతువేదికలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మీర్జా ఫజల్‌బేగ్, నాయకులు పోచబోయిన మల్లేశం, ఇడం శ్రీనివాస్, రాపోలు వెంకటేశం, కట్ట మహేందర్, తాటిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధికి టీకాలు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చాడలో ఉచిత గాలి కుంటు వ్యాది టీకాలు నాలుగు నెలల పైబడిన ఆవులు, గేదెలకు మొత్తం సుమారుగా 450 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు జబ్బు వచ్చిన వెంటనే గ్రహించవలసి ఉంటుందని, టీకాలు వేస్తే జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు. జిహెచ్‌ఎంసి రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చాడ సుకునందన్ రెడ్డి, వీరబోయిన మహేందర్ యాదవ్, ఎం.అనిత, ఎల్‌ఎస్‌ఎం డి.అంజాద్, గోపాలమిత్ర వేణు రెడ్డి, కుమారస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

# బైటెక్ ఎక్స్ఎల్ సెయింట్ మేరీస్ గ్రూప్ అవగాహన ఒప్పందం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు డిజిటల్ స్కిల్లింగ్‌లో పరివర్తన కోసం బైటెక్ ఎక్స్ఎల్ సెయింట్ మేరీస్ గ్రూప్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు దేశ్ముఖి పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ సంస్థ చైర్మన్ డాక్టర్ రెవ్.కె.వి.కె.రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యం, అకడమిక్ ఇంటిగ్రేషన్, డిజిటల్ స్కిల్లింగ్, ఉపాధికేంద్రీకృత అభ్యాసం ద్వారా 11,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్, బైటెక్ ఎక్స్ఎల్, ఏఐ డ్రివెన్ లెర్నింగ్ సొల్యూషన్స్‌లో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ఎడ్టెక్ కంపెనీ, 4,000 మంది మహిళలతో సహా 11,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా రూపొందించిన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ మోడల్ను ప్రవేశపెట్టడానికి సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌తో ఈ అవగాహన ఏర్పాటు చేసుకున్నాట్లు చెప్పారు.



# ముగిసిన నాణ్యత వారోత్సవాలు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల హిందూస్తాన్ శానిటరీ వేర్ పరిశ్రమలో ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమైన వారోత్సవాలు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిందుస్థాన్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వివేక్ తివారి మాట్లాడుతూ నాణ్యత అంటే కేవలం మాట మాత్రమే కాదు ప్రతి ఉత్పత్తి ప్రతి హామీ ద్వారా వస్తువుల తయారుచేసి వినియోగదారులకు నామ్మ కం కలిగించాలన్నారు. హిందువేర్‌లో నాణ్యత సంస్కృతి ప్రతి రోజూ మరింత బలపడుతోందని తెలిపారు. కార్మిక సంఘం అధ్యక్షులు గాదె నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని నాంచారిపేటలో ఇటీవల ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహమ్మద్ కరీం కుటుంబ సభ్యులను కరీంతో పాటు చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాడలో 1991/92 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పరామర్శించి అతని కుమార్తెకు రూ.52 వేలు డిపాజిట్ చేసి బాండ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.రామ్ రెడ్డి, పోతగాని గోపాల్, కొండ బిక్షపతి, ఆడెపు శ్రీనివాస్, అల్లాడి రమణ, కుమారస్వామి, పబ్బతి కృష్ణారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, మర్రిపల్లి శ్రీనివాస్, మంత్రి ఉప్పలయ్య, పైళ్ల మల్లారెడ్డి, శ్రీశైలం, అన్నెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సునిత గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/డిండి;** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునిత గెలుపును కాంక్షిస్తూ నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌తో కలిసి బోరబండ డివిజన్ లో డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు డిండి మండల భారాస అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి సునీత విజయం ఖాయం అని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, నాయకులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వెంగల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# వనభోజన మహోత్సవం

**ప్రజాపక్షం/ కోదాడ:** కోదాడ మండల పరిధి దోరకుంట శివారు ఇండ్రస్టియల్ పార్కు వెనుక గల మామిడి తోటలో ఈనెల 16న నిర్వహించు కమ్మ వనభోజన వహోత్సవాన్ని విజయవంతం చేయాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ నాయకులు అన్నారు. శనివారం మహోత్సవ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కోదాడ ఆర్టీసీ బస్టాండ్, ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి బస్సు సౌకర్యం ఉంటుదన్నారు. కమ్మ సోదరులు, సోదరిమణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం పాల్గొన్నారు.

# మొక్కల రక్షణ మనందరి బాధ్యత



**ప్రజాపక్షం / కోదాడ :** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటి సంవరక్షణ బాధ్యత మనందరిపై ఉందని అధ్యాపకులు మంద శ్రీనివాస్ అన్నారు. శనివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల అవరణలో వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మొక్కలు నాటి మాట్లాడారు. సభ్యులు తమ వంతుగా ప్రతి ఒక్కరు మొక్క లు నాటాలని కోరారు. మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కల్యాణ్, తురక సాయి రాజ్, చర్చి ఫాదర్ అలెక్స, వెంకటయ్య, ఎర్రబాబు, కల్యాణ్‌బాబులు పాల్గన్నారు.

# మహాసభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఈనెల 13న జరిగే సిఐటియు మండల మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభకు మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు రాజు, భాష, నసీరుద్దీన్, నాగు, మదర్, శీను పాల్గొన్నారు.

# శివన్నగూడలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని శివన్నగూడలో కుమారస్వామి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద శనివారం రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని యజమాని నాగార్జున మన్నెగూడలోని మహోనియా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,మాల్‌లోని పీపుల్స్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించారు. షుగర్,బిపి, గుండె పరీక్షలు,థైరాయిడ్,మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా,విష జ్వరాలకు వైద్యులు చూసి ఉచితంగా మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భాస్కర్,డాక్టర్ రాఘవేంద్ర ,డాక్టర్ రమేష్,డాక్టర్ తేజశ్రీ,డాక్టర్ సువర్ణ,వైద్య సిబ్బంది,ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది పాపచారి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని అజిలా పురం గ్రామానికి చెందిన వెంకటేష్ గౌడ్(38) రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ పంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్‌తో మరణించాడు. నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద ఈ ప్రమాదం జరిగింది.భవనంపైకి వేలాడు తున్న విద్యుత్ తీగల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని,ఇది విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే అని స్థానికులు ఆరోపించారు. దీనికి నిరసనగా, బంధువులు సాగర్ హైవేపై బైఠాయించి ధర్నా చేపట్టారు.





## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో 23వ వార్డు ఇందిరానగర్‌లో ఉచిత వైద్య శిబిరంను పార్టీ సీనియర్ నాయకులు బండారు లోకేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ వైద్య బృందం డా॥ఫైజల్, డా॥తేజ, డా॥ సంఘవి సిబ్బంది ఇజాజ్, ఝాన్సీ రాణి, భాను గౌడ్, రాజు గౌడ్, సాయి సుఖేష్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు బలరాం పాల్గొన్నారు.

## 'హలో మాల ఛలో ఢిల్లీ' విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హలో మాల ఛలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని తెలంగాణ జాతీయ మాలమహానాడు స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, జిల్లా అధ్యక్షుడు బోగరి విజయ్‌కుమార్‌లు అన్నారు. శనివారం పట్టణంలో వారు హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధిచిన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఇట్టి మహాసభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు కోడిరెక్క శౌరి, పెయ్యాల ప్రసాద్, జోసఫ్, బైరం గురవయ్య, శివనేని మట్టయ్య, గండమల్ల వికాస్, చింతపల్లి శివ, సామ రవి, బండ్ల వెంకన్న, గూడూరు రవి, వెలిజాల ఏడుకొండలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం

**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో మునుగోడు మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ కులమత బేధాలకు తవులేకుండా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆలోచనతో శనివారం అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వాములకు మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి చేతుల మీదుగా అన్నదానాన్ని చేశారు. మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పందుల నరసింహ,పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి గాలీబ్,ఎండి గౌస్,ఎండి కాలేదే ,తాజుద్దీన్,ఉమర్,సాగర్, గురుస్వాములు యాదయ్య, సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో అన్నదానం





**ప్రజాపక్షం / కోదాడ :** పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ సమీపంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారుల అన్నదానానికి పట్టణానికి చెందిన దాత గుమ్మడపు సుగుణమ్మ తన భర్త గమ్మడపు సీతయ్య జ్ఞాపకార్థం రూ॥18,116లు శనివారం అందించారు. ఆలయ కమిటీ వారు మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం మాలధారులకు పెరుగును అందిస్తున్న వి.ఎన్.ఆర్ డైరీ నకిరేకల్ యాజమాన్యం మారెళ్ల పుల్లారెడ్డి, ధర్మపత్ని నాగమణిలకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రావు, ధర్మపత్ని పద్మజా, కోదాండరామ్, లక్ష్మి నిహారిక, ఆలయ కమీటి ప్రదాన కార్యదర్శి చల్లా రామూర్తి, ఉపాధ్యాక్షులు కొక్కు లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి సురభి నర్సయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** అన్ని దానాల్లో కన్న అన్నదానం చాల గొప్పదని దేవాలయ కమిటి చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న శ్రీ హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలోని అన్నదాన సత్రంలో దేవాలయ కమిటి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన వితరణ చేపట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన దేవినేని సీతరామయ్య మాధవి దంపతులు 30వేల రూపాయలు, ధనలక్ష్మి పార్‌బాయిల్డ్ మిల్లు యాజమాని, గౌతమి రైస్‌మిల్లు యాజమాన్యాలు క్వింటా బియ్యం, మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన దాసరి యల్లయ్యవిజయలక్ష్మి దంపతులు 50 కేజీల బియ్యంను విరాళంగా అందజేసినట్లు దేవాలయ కమిటి చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి లు తెలిపారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు...

**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఈనెల 6న పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన అండర్ 17 విభాగ జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం తో ముగిశాయి.ఈ కార్యక్రమానికి ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న,ఎంఈఓ తరి రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.వివిధ విభాగాల్లో గెలుపొందిన జట్లు క్రీడాకారుల వివరాలు. కబడ్డీలో అనంతరం జట్టు ప్రథమ,నేరేడుచర్ల జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. ఖోఖోలో కొల్లి ముంతలపాడు జట్టు ప్రథమ,నాగార్జున సాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించగా వాలీబాల్‌లో అనంతారం జట్టు ప్రథమ,పోచంపల్లి జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి.టెన్ని కాయిట్ లో అనంతారం జట్టు ప్రథమ,మునుగోడు జట్టు ద్వితీయ బహుమతిని సాధించగా చెస్‌లో అనంతారం జట్టు



ప్రథమ,నాగార్జునసాగర్ జట్టు ద్వితీయ బహుమతిని సాధించాయి. ఇక అథ్లెటిక్స్ విభాగంలో100 మీటర్ల పరుగు పందెంలో నాగార్జునసాగర్‌కు చెందిన ఎం గణేష్ ప్రథమ,నేరేడుచర్లకు చెందిన ఎస్‌హేమంత్ ద్వితీయ,అనంతారంకు చెందిన ఆనంద్ తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో నాగార్జున సాగర్‌కు చెందిన ఎం గణేష్ ప్రథమ, అనంతరంకు చెందిన కే ఆనంద్ ద్వితీయ పోచంపల్లికి చెందిన డి పవన్ తృతీయ బహుమతి సాధించారు.

# కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రశంసలు అందుకున్న నిఖిత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం తిరుపతి పట్టణంలో భారత్ ఆరట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంగీత అన్నమయ్య నృత్యోత్సవం 2025లో పోచంపల్లి పట్టణానికి చెందిన శ్రీదేవి నృత్యాలయ ట్రైనర్ శాస్త్రీయ కూచిపూడి నృత్య కళాకారిణి బడుగు నిఖిత అన్నమాచార్య సంకీర్తనలపై అద్భుత నృత్య ప్రదర్శన చేసి అందరిని ఎంతగానో ముగ్ధులను చేసి ఆహూతులు ముఖ్య అతిథుల చేత అభినందనలు ప్రశంసలు అందుకున్నట్లు తండ్రి బడుగు శివశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా గ్లోబల్ ఈవెంట్‌గా అన్నమయ్య సంగీత నృత్యోత్సవంలో రెండు రోజులపాటు ఆమెతో పాటు తన పదిమంది శిష్య బృందంచే సంగీత శాస్త్రీయ నాట్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన చెప్పారు. నేడు తన శిష్య బృందంచే నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. భారత్ ఆరట్స్ అకాడమీ చైర్మన్ కదిరి వెంకట రమణా రావు సారథ్యంలో జాతీయ, రాష్ట్రీయ దాదాపు 100పైగా వేదికలపై బడుగు నిఖిత తన కూచిపూడి నృత్యంతో మెస్మరైస్ చేస్తూ ప్రముఖుల చేత అవారడ్స్ రివారడ్స్‌తో పాటు ఘన సత్కారాలు పొందటం విశేషం. కాగా 2012 సిలికాన్ ఆంధ్ర పేరుతో ప్రపంచవ్యాప్తంగా హైదరాబాదులో 5700 మంది కూచిపూడి నృత్య కళాకారులచే నిర్వహించిన




కార్యక్రమంలో నిఖిత పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికారడ్స్ సర్టిఫికెట్ పొందింది. సిబిఐ డైరెక్టర్ అతుల్ వర్మ, కమిషనర్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ సమక్షంలో నిఖిత అమోఘమైన నాట్య ప్రదర్శనను చూసి మురిసిపోయి గొప్పగా సన్మానించడం గమనార్హం.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కుటుంబ కలహాలతో డిండి మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన జటమోని నర్సింహా(55) మండల కేంద్రంలోని పశువుల సంతలో శుక్రవారం రాత్రి ఒక పందిరి కొట్టంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన జటమోని నర్సింహా, సెక్యురిటి గార్డ్‌గా పనిచేస్తున్నాడు. మృతుడు కుమారుడు అయిన జటమోని ఆంజనేయులు కోడలు మాధవికి సంసారం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయంలో కోడలు కుటుంబ సభ్యులు, మృతుని కుటుంబ సభ్యుల మధ్య గురువారం గొడవలు జరిగాయి. కోడుకు సంసారం విషయంలో మనస్తాపానికి గురైన జటమోని నర్సింహా డ్యూటికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి డ్యూటికి వెళ్ళకుండా కొండమల్లేపల్లికి వచ్చి సంతలోని ఒక పందిరి కొట్టంలో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని కొడుకు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

## మారుమూల గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం



**ప్రజాపక్షం/చండూరు** : నల్లగొండ జిల్లా చండూరు మండలం మారుమూల గ్రామమైన తుమ్మలపల్లిలో అన్ని వసతులతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని,గ్రంథాలయానికి సావిత్రిబాయి పూలే పేరు పెట్టడం సంతోషకరమైన విషయం అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో ఇంగ్లీష్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న హెప్సిబా అన్నారు. శనివారం ఆమె తుమ్మలపల్లిలోని గ్రంథాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వాహకులకుపలు సూచనలు చేశారు.గ్రంథాలయానికి తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని గ్రంథాలయ నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కురుపాటి శివకోటిరుపాటి శివకోటి, గుండ్రెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్యపరమైన సలహాలు,సూచనలు అందిస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాల న్నారు. జ్వర పీడితులకు తప్పకుండా స్క్రీనింగ్ చేయాలన్నారు. అనంతరం కమ్యూనిటి హెల్త్ సెం టర్ ఆవరణలో వైద్య సిబ్బందితో కలిసి వందేమా తరం ఆలపించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కల్యాణ్ చక్రవర్తి,సూపరింటెండెంట్ శంకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని,వైద్యులు దీపక్, రుబీనా,ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సూర్యాపేట పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా ఆదేశాలతో పట్టణంలోని నల్లాల బావి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నేరెళ్ళ మధు గౌడ్, భూక్య రాజు నాయక్, కొండగడుపుల సూరయ్య, గోపగాని గిరి గౌడ్, జితేందర్, గునగంటి మధు, నరేష్ గౌడ్, వెంకటేష్ నాయక్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ ఎన్ఎస్‌యు కార్యకర్తలు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్, వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఆదేశానుసారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, సింగిల్‌విండో డైరెక్టర్ నాగు ఆంజనేయులు, నాయకులు గర్దాస్ సురేష్, గోపాల్‌రెడ్డి, పబ్బు మల్లేశం, సత్యనారాయణ, కొండం లింగారెడ్డి, రుద్రల గోపాల్‌స్వామి, నజీర్, పూస సత్యనారాయణ, చిన్నపాక స్వామి, రాగిరి మల్లేశం పాల్గొన్నారు.

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శనివాం స్థానిక సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మీర్జా బషీర్‌బేగ్, పూస బాలనర్సయ్య, పెద్దగోని వెంకటేష్, గర్దాస్ సురేష్, జిలాల వెంకటేశం, రాయిని రమేష్, కొత్తపెల్లి అబ్రహంకుమార్, కోట సుధాకర్, ఆముద లక్ష్మ ణ్, అప్పం లక్ష్మీనర్సు, మోటే మారయ్య, మొహమ్మద్ అక్రం, మోటే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోమారి మహేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మోటకొండూరు :** మోటకొండూర్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, మోటకొండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులంతా కలిసి కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, పిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి నాయిని మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ కైసర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.













**ప్రజాపక్షం/డిండి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డమీది సాయి, నాయకులు వెంకటేష్, లక్ష్మ ణ్, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, సలయ్య, రహీం, సలీం, ఖయ్యుమ్, ఖలీం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, నాయకులు కందడి అనంతరెడ్డి, పోతగాని మల్లేశం, కోరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం సంఘం గ్రామంలో భీమలింగేశ్వర స్వామి వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, సిలుగూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, కనకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూరు (యం) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో కస్తూర్బ గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు పండ్లను పంపిణి చేశారు. ఎన్ఎస్ యూఐ పట్టణ అధ్యక్షులు గుండేగాని కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి మురళి కృష్ణ, ఎన్ఎస్‌యూఐ నాయకులు చేపూరి సాయి సోమేశ్వర్, గుండేగాని వినయ్ పాల్గొన్నారు.





# జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు



**-48 గంటల్లో గన్నీ సంచులు సరఫరా చేస్తున్నాం**
**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్నీ సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్నీ సంచులు అందించడం జరుగుతుందన్నారు. రైతుల ఇంటి వద్దకు గన్నీ సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు 9,71,500 గన్నీ సంచులు పంపిణీ చేశామన్నారు. గన్నీ సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడ గన్నీ సంచుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 27.50 లక్షల విలువ గల 75 చెక్కులను శనివారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా మండల, డివిజన్ పార్టీ అధ్యక్షులకు, కార్పొరేటర్లకు, నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే చెక్కులు పంపిణీ చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు రాపర్తి శరత్, నాగండ్ల దీపక్ చౌదరి, పల్లెబోయిన చంద్రం, రఘునాథపాలెం మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లా నాయక్, మహ్మద్ ఆసీఫ్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ క్రీడల్లో ఎస్‌వీఎం విద్యార్థుల సత్తా




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో ఖమ్మం నగరం శ్రీనివాస నగర్‌లోని ఎస్‌వీఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సర్దార్ పటేల్ మైదానంలో జరిగిన ఖమ్మం సౌత్ జోన్ క్రీడల్లో భాగంగా బాలికల విభాగంలో అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఎస్‌వీఎం పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ స్థానంలో నిలిచి మెమెంటో, సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్లు డా॥ కిషోర్, కొండా శ్రీధర్‌రావు, ఉమాకిషోర్ తదితరులు పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక వ్యాయామం ఉంటుందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించేలా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్ర కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో భాగంగా స్కిట్ విభాగంలో నాల్గవ స్థానంలో నిలిచారు. సర్వజ్ఞ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అద్భుతమైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి నాల్గవ స్థానం సాధించడం ఎంతో హర్షణీయమన్నారు. తమ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ముగిసిన 11వ జోనల్ క్రీడలు



ప్రజాపక్షం/వైరా: వైరాలోని ఆసంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న 11వ జోనల్ స్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమని, క్రీడల్లో స్నేహబంధాన్ని దృఢంగా పెంచుతాయని అన్నారు. ఓటమిలోనే గెలుపు ఉందని తెలిపారు. ప్రపంచ మహిళ క్రికెట్ టోర్నమెంట్ వరల్డ్ కప్ సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటలో విజయం సాధించాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ ఆఫీసర్ ఎం.అలివేలు, జోనల్ ఆఫీసర్ విద్యారాణి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, డిస్ట్రిక్ట్ కన్వీనర్ కె.రాజ్యలక్ష్మి, 14 కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అమర వీరుల స్ఫూర్తితో పోరాటాలు




ప్రజాపక్షం/ రఘునాథపాలెం : అమర వీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ కార్యాలయంలో అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నర్సయ్య మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నవంబర్ ఒకటి నుంచి తొమ్మిది వరకు అమర వీరుల వర్ధంతి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమర వీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామనాథం, బాబు, రాంబాబు, పిచ్చయ్య, స్టాలిన్, కళావతి, ప్రశాంత్, సునీల్, ఇజ్రాయిల్, కృష్ణ, రాయప్ప, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రముఖ విద్యావేత్త, ఎస్‌బిఐటి, ఆర్‌జెసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలను శనివారం ఎస్‌బిఐటి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్, ఖమ్మంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నారన్నారు. స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కళాశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు. ఎస్‌బిఐటి కళాశాలకు యుజిసి అటానమస్ హోదాతో పాటు న్యాక్ ఎప్లస్ గ్రేడ్ సాధించి జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొని జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సత్యసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నాగండ్ల దీపక్ చౌదరి, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, నరాల నరేష్, మోహన్ నాయుడు, దీప్లానాయక్, దేవ్ సింగ్, బానాల లక్ష్మణ్, కార్పొరేటర్లు, పోతగాని రమణ, చంద్రిక, మంగ పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ బోళ్ల గంగారావుకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన బోళ్ల గంగారావును శనివారం వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబడిపూడి శ్రీకాంత్, మేకల కిషోర్, గూడా జాన్, మెరుగు నాగరాజు, చర్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం జింకలగూడెం గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు జవ్వాజి నాగరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, దుగ్గిరాల శ్రీనివాసరావు, జవ్వాజి వెంకటేశ్వరరావు, షేక్ ఇస్మాయిల్ మహ్మద్‌మీరా, షేక్ నమూల్లా, షేక్ నాగుల్‌మీరా, షేక్ యాకోవలి, షేక్ రఫి, షేక్ మహబూబ్ అలి, షేక్ ఇమామ్ సాహెబ్, కరీం, షేక్ హుస్సేన్, ఎస్‌డి.కరీం, ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల నగదు చెల్లింపులో ప్రభుత్వ అలసత్వం తగదు



- టెట్ మినహాయింపుకై విద్యాహక్కు చట్టం నిబంధన 23ని సవరించాలి
- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్

**ప్రజాపక్షం/మధిర :** ఎంతో ఒత్తిడిని జయించి ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్దాల కాలం పాటు సేవలందించి రిటైర్డ్ అవుతున్న వారు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం ఆలసత్వం సరికాదని, తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టివిఎం ఉన్నత పాఠశాలలో మధిర కేంద్రంగా సంఘ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు షేక్.రంజాన్ ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటు చేసిన 8వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు, పిఆర్సి, డిఎ పెంపుదల వర్తించకపోవడం ఫెన్సనర్ల పాలిట శాపంగా మారాయని అన్నారు. ఐటి స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యకు చట్టంలోని సెక్షన్ 23ని సవరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్‌లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయటం జరుగుతుందని అన్నారు. విద్యారంగా అభివృద్ధి, పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ రకమైన వైఖరి సరికాదన్నారు. అనంతరం టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బండారు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇర్రి వీరయ్య, ఉపాధ్యక్షులుగా షేక్.ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారిగా బైర్ల చెన్నయ్య, కార్యదర్శులుగా జివిఎంఎస్ రాణి, షేక్.లాల్అహ్మద్, ఊట్ల కొండలరావు, మల్లా రాజు, పఠాన్ భాజీఖాన్, లంక నాగేశ్వరరావు, రమేష్‌బాబు, దోర్నెల కవిత, నిమ్మగడ్డ గోపిచంద్, గడ్డం విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్.నాగూర్‌వలీ, అనుమోలు కోటేశ్వరరావు, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఎ.వినోద్‌రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మిరాఖాన్, మండల కమిటీ సభ్యులు, మధిర మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జమలాపురం గ్రామానికి చెందిన తుళ్లూరి సీతారామయ్య, పద్మావతి దంపతుల కుమారులు కోడళ్లు మనవళ్ల వితరణతో ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల వితరణతో ప్రతిరోజు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి లక్కిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రతిరోజు వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థల దాత గౌరవాధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, అధ్యక్షులు బొబ్బా కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజా లక్ష్మి, ఉపాధ్యక్షులు యిమ్మిడి ఈశ్వర్‌చంద్ర, విద్యాసాగర్,, సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలాకృష్ణ, ఆలయ మాజీ ఈఓ విష్ణుమూర్తి, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** అనారోగ్య సమస్యలతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తగరం నాగరాజు (36) మిషన్ భగీరథ పథకంలో కొణిజర్ల మండలం తుమ్మలపల్లిలో అవుట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా నాగరాజు కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య వెంకటలక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ తెలిపారు. భార్య వెంకటలక్ష్మి కలెక్టరేట్‌లో క్యాంటీన్‌లో పని చేస్తుంది. నాగరాజు నేత్రాలను నేత్రనిధికి కుటుంబ సభ్యులు దానం చేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం సత్తుపల్లి ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చారు. సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వాగ్దానాలు మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఉచితంగా సన్న బియ్యం, రెండు వందల యూనిట్ వరకు విద్యుత్ ఉచితంగా, మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితంగా పేద ప్రజలకు వివిధ రకాల పెన్షన్లు ప్రతి నెల అందిస్తున్నారని, ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. సత్తుపల్లి ఎంఎల్‌ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో వారి ఆదేశాలతో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా జరిపామన్నారు. ఈకార్యక్రమంలో వినుకొండ విష్ణు, మనోజ్ రామారావు, జానీ, ఖమ్మంపాటి కాంతారావు, రవి , అనిల్, గఫార్, అప్పారావు, నాగుల్ మీర ఇతరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

-నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మాజీ సర్పంచ్ బోడ మోహన్ కృష్ణ అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు శనివారం మోహన్ కృష్ణ నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వైరా మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ మోహన్ కృష్ణ సేవలు మరువలేవని కొనియాడారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయే మోహన్ లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. సుమారు ఎన్నో ఏళ్లపాటు ప్రజాప్రతినిధిగా కొనసాగిన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు అజ్మీర వీరన్న, బోళ్ళ రామస్వామి, హనుమకొండ రమేష్, గంగరబోయిన సత్యం, రాధా గోవిందు, తురక మల్లేష్, గంగరబోయిన మురళి, తదితరులు ఉన్నారు.

# జమలాపురం వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సర్వాంగ అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారు అమ్మవార్లు ముత్యాల కవచ అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి అమ్మవార్లకు నిత్య కళ్యాణాన్ని అర్చకులు శ్రీనివాస్‌శర్మ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి అమ్మవారి ఆలయాలతో పాటుగా వినాయకుని, ఆంజనేయస్వామి, శివాలయం, అయ్యప్పస్వామి ఆలయాలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్, వేద పండితులు విజయ కృష్ణ, ప్రసాద్, వేద పండితులు విజయకృష్ణ, సాయి అభిలాష్‌శర్మ, ముఖ్య అర్చకులు ఎం.వెంకటరమణ, రఘురామకృష్ణశాస్త్రి, మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మశాస్త్రి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ శివారు అడవి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, ఆ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచంలో అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ విజయ్ సింహారెడ్డి తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పడ్డారు. వారి దగ్గర నుండి 4 సెల్ ఫోన్లు రూ 2500నగదు స్వాధీనం చేసుకొని, సెల్ ఫోన్లు నగదును సీజ్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక జూద క్రీడలను ఉపేక్షించేది లేదని, మండలంలోని మీ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన పోలీసులకి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్, హోంగార్డు కృష్ణ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన అయ్యప్ప స్వాములు



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన జర్పుల వినోద్ సోనియాగాంధీ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శనివారం పోలంపల్లి గ్రామానికి చెందిన గురు స్వాములు మంగీలాల్, రవీందర్, సర్వన్, కిషన్, లక్ష్మణ్ స్వాములు రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈసందర్భంగా వినోద్ స్వామి అయ్యప్ప స్వాములకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉండేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. వైరా ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు భూక్యా రవి, అజ్మీర సంపత్ స్వామి, బోడ అశోక్, అశోక్ స్వామి, వెంకట్‌చారి, మోతీలాల్, గుగులోత్ వీరేందర్, జె వీరేందర్, గోపాల్ స్వామి, గుణస్వామి, సంతోష్, సాగర్, బోడ ప్రతాప్, వీరు, సర్వన్, తదితరులు పాల్గొన్నారు.